www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 19, నవంబర్ 2024 పేజీలు: 04



# మంత్రిని విమర్శించే స్థాయి నీది కాదు..

- కేంద్రం నుంచి వచ్చే 900 కోట్ల రూపాయలను మంజూరుకై డిమాండ్ చేయండి..
- బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణపై, ఘాటైన వాక్యాలు చేసిన శాంసన్ రాజు..



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-నవంబర్ 18:

మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను విమర్శించే స్థాయి నిది కాదు అని, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యులు రామకృష్ణపై, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శాంసన్ రాజు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. 2వ వార్డులో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో శాంసన్ రాజు మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 303 కోట్ల రూపాయలను మంజూరు చేస్తే, మంత్రి పొన్నం ప్రభాకర్ కు అవగాహన లేదు అని అనడం విడ్డూరంగా ఉంది అని అన్నారు. మిగతా 2లో..



# ప్రజాపాలన విజయోత్సవ సభ విజయవంతం చేయండి

- ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-నవంబర్18:

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మామిడాల యశస్విని  రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుంది. ఈ సందర్భంగా నేడు హనుమకొండలో ఆర్ట్స్ కాలేజీలో తొలి సభ జరగనుంది. ప్రజాపాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. సంవత్సరంలో కాంగ్రెస్ చేపట్టిన పథకాలు మహిళలకు ఉచిత బస్సు,గృహ జ్యోతి పథకం 200 యూనిట్లు వరకు, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే రాజీవ్ గాంధీ ఆరోగ్యశ్రీ పథకం ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయల వరకు పెంపు.రెండు లక్షల రుణమాఫీ ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు, విద్యార్థులకు హాస్టల్ చార్జీలు పెంపు, ఇంటిగ్రేటెడ్ స్కూల్ వంటి పథకాలు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి. ఇందిరా గాంధీ పేరు మిగతా 2లో..

# అభయాంజనేయ స్వామి, గణపతి విగ్రహ, ధ్వజస్తంభం ప్రతిష్టాపన మహోత్సవం





- ముఖ్య అతిథిగా హాజరైన సిబిఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ మాజీ జెడ్పిటిసి డాక్టర్ చిక్కుడు అనురాధ
- భారీగా పాల్గొన్న గ్రామ ప్రజలు

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్.భరత్)-నవంబర్ 18:

జ్యోతి నాయక్ తండలో మూడు రోజులుగా కొనసాగుతున్న శ్రీ రామాంజనేయ హనుమాన్ దేవస్థానం ప్రారంభోత్సవ ఉత్సవహోలలో భాగంగా 3రోజుల నుంచి గ్రామస్తులందరూ మిగతా 2లో..

## అభయాంజనేయ స్వామి, గణపతి విగ్రహ, ధ్వజస్తంభం

# ప్రతిష్టాపన మహోత్సవం





(మొదటిపేజీ తరువాయి..)

అభయాంజనేయ స్వామి యొక్క పూజలను ఘనంగా నిర్వహించడం జరిగినది అందులో భాగంగా మొదటిరోజు స్వామి వారిని గ్రామస్తులందరూ భారీగా ఊరేగింపు చేసి వారికి పూజలు నిర్వహించడం జరిగినది. అదేవిధంగా రెండవ రోజు స్వామివారి ఆలయం ముందు మహా హోమము యజ్ఞాలతో రామ నామాలతో హనుమాన్ నామాలతో స్వామి వారి భజన నిర్వహించడం జరిగినది. అదేవిధంగా గ్రామస్తులందరూ స్వామివారి సేవలో మునిగిపోవడం జరిగినది ఈ పూజా కార్యక్రమంలో గ్రామస్తులందరూ వారి కుటుంబ సమేతంగా స్వామి వారి పూజలు నిర్వహించడం జరిగినది. అదేవిధంగా మూడవరోజు అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు గణపతి విగ్రహ ప్రతిష్ట తో పాటు ధ్వజస్తం ప్రతిష్ట చేయడం జరిగినది. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ప్రతిష్ట చేసే సమయంలో అభయాంజనేయ స్వామి పాదాల వద్ద శ్రీను లలిత దంపతులు వారి ముఖ్యమైన జ్ఞాపకార్థాన్ని బంగారాన్ని స్వామివారి పాదాల దగ్గర ఉంచడం జరిగినది. ఆదే సమయంలో గ్రామస్తులందరూ స్వామి వారి పాదాల వద్ద వారికి తోచిన నాణ్యాలతోపాటు వెండి ఉంగరాలను అదేవిధంగా ఎండి కమ్మలను ముక్కుపుడకలతో పాటు వారి పిల్లల మెడలో ఉన్న హారాలను కూడా ఉంచడం జరిగినది ఎందుకనగా వారికి అన్ని విధాలుగా స్వామివారి అనుగ్రహం ఉంటుందని నమ్మకముతో అలా చేయడం జరిగినది. అదేవిధంగా ఈ దేవస్థాన నిర్మాణం కోసం భూదానము చేసిన మూడవ రంజానారి కుమారులు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగినది అదేవిధంగా దేవస్థానం నిర్మాణం కోసం కృషిచేసిన మాజీ సర్పంచ్ రాము వారి అన్నదమ్ముల బృందానికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తూ వారికి సహకరించిన కమిటీ సభ్యులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గ్రామస్తులు అదేవిధంగా నిర్మాణం కోసం దేవాదాయ శాఖలోని ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారి సహకారం ఉన్నది కాబట్టి ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారికి కూడా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతీమణి సిపిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ అమ్రాబాద్ మాజీ జడ్పిటిసి చిక్కుడు అనురాధకు జ్యోతి నాయక్ తండ గ్రామస్తులు మంగళ వాయిద్యాలతో అదేవిధంగా తేజ రాథోడ్ హర్షిక రాథోడ్ తన్వి రాథోడ్ పూలకొండ ఇచ్చి స్వాగతం పలికారు స్వామివారి దేవస్థానం వరకు తీసుకెళ్లి స్వామి వారిని దర్శించుకున్న డాక్టర్ చెక్కులను రాధ కు శీను లలిత దంపతులతో పాటు గ్రామస్తులు దేవాలయ కమిటీ ఘనంగా సన్మానించడం జరిగినది అదేవిధంగా వేద పండితులు ఆశీర్వచనం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ చిక్కుడు అనురాధ మాట్లాడుతూ ఈ తాండాల్లో ఎంత భక్తి ప్రవర్తనలతో ఉన్న జ్యోతి నాయక్ తండ ప్రజలకు ఆ దేవుని యొక్క ఆశీర్వాదముతో పాటు మీ అందరి యొక్క ఆయురారోగ్యాలతో ఉండాలని ఈరోజే ప్రతిష్టించిన అభయాంజనేయ స్వామికి వేడుకుంటున్నానని తెలియజేశారు. అదేవిధంగా ఈ దేవస్థాన అభివృద్ధిలో భాగంగా మా వంతు కృషి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పదర మాజీ జెడ్పిటిసి రాంబాబు నాయక్, వార్డెన్ రాములు నాయక్ ఆర్టీసీ ఉద్యోగులు చందు నాయక్, బస్తీ రామ్ నాయక్, ఉపాధ్యాయులు చందు నాయక్, శంకర్ నాయక్, అయ్యప్ప స్వాములు ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు

### నూతనంగా నిర్మించనున్న మైరమ్మ దేవస్థానం ప్రాంతాన్ని సందర్శించిన చిక్కుడు అనురాధ

జ్యోతి నాయక్ తండ గ్రామంలో గ్రామస్తులందరూ కలిసి నూతనంగా నిర్మించనున్న మైరమ్మ దేవస్థానం స్థలాన్ని సందర్శించిబంజరైనది. ఈ సందర్భంగా మేరమ్మ దేవస్థానం నిర్మాణ కమిటీ చైర్మన్ ఆర్ భరత్ అమ్మవారి నిర్మాణం కోసం వారు చేసిన ప్రణాళికను సిపిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ వివరించగా వారు స్పందిస్తూ మైరమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దేవస్థానం నిర్మాణం కోసం గ్రామస్తుల భాగస్వామ్యంతో పాటు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మరియు నా యొక్క కృషి ఉంటాదని తెలియజేస్తూ అమ్మవారి దేవస్థానం నిర్మాణం కోసం అన్ని విధాలుగా నా వంతు సహాయం అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, పదర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామలింగయ్య,అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి నారాయణ గౌడ్, జ్యోతి నాయక్ తండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ బాన్య, సక్ర, దేవుల గుండ్యా దేసు, జూనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్ దగ్నానాయక్, శేఖర్ నాయక్, రాములు నాయక్, తండా పెద్దమనుషులు జ్యోతి నాయక్, రాజు నాయక్ గుండు నాయక్, దేవస్థాన కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజా పాలన విజయోత్సవ సభ విజయవంతం చెయ్యండి

(మొదటిపేజీ తరువాయి..)

వినపడని కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు పొందెనిది ఊరే లేదు.సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ తెచ్చిందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.మనం ప్రజాపాలనలో ప్రజలకు అనుకూలంగా పాలన ఉండాలని ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉండొద్దు. మతాల మధ్య చిచ్చు పెట్టడం కానీ వర్గాల చేయడం వాళ్లకే సాధ్యం అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో మంచిగా బుద్ధి చెప్పారు..పదవులు లేవని పిచ్చి పట్టినట్టు ఏమి చేస్తున్నారో అర్థం కావడం లేదు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ పాలకుర్తి మండల అధ్యక్షులు గిరాగాని కుమార్ స్వామి, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ నేత, దేవరపుల మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, కొడకండ్ల మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, పాలకుర్తి గ్రామ అధ్యక్షులు కమగాన్ని నాగయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగు కృష్ణమూర్తి, జలగం కుమార్, ఎర్రబెల్లి రాఘవరావు, వీరమనేని యాకాంతరావు, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మంత్రిని విమర్శించే స్థాయి నీది కాదు

(మొదటిపేజీ తరువాయి..)

నియోజకవర్గం డెవలప్మెంట్ కోసం నిధులు మంజూరు చేయాలని, మొదటగా రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి సిఫారసు చేసిందని తెలిపారు. కంటోన్మెంట్ బోర్డుకు రావాల్సిన 900 కోట్ల రూపాయలు బకాయిలలో, కనీసం 200 కోట్లు అయినా తీసుకువచ్చి నియోజకవర్గం అభివృద్ధి కోసం బిజెపి పార్టీ నాయకులు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. రామకృష్ణ... ఇంకొకసారి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లను, మంత్రులను, పార్టీ నాయకులను విమర్శిస్తే నీ ఇల్లు ముట్టడిస్తామని శాంసన్ రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 2వ వార్డు ఇన్ చార్జ్ శ్రీనివాస్, ఆంజనేయులు, సిపిఎం యాదగిరి, నగేష్ యాదవ్, ఇటుక గోపి, ఎండి జిలాని, ఎండి గౌస్, అస్గర్, నాగేశ్వర్, అన్నా నగర్ మురళి, పాండు వరప్రసాద్, అజయ్ కుమార్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కారు, బైక్ ఢీ..

- వ్యక్తికి తీవ్ర గాయాలు

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 18:**

మండల పరిధిలోని నాంచారి మదూర్ సమీపంలో గల డబుల్ బెడ్ రూమ్స్ వద్ద వరంగల్ ఖమ్మం నేషనల్ హైవే రహదారిపై కారు బైకు ఢీకొని అదే గ్రామానికి చెందిన గ్రామస్తుడు షీలా యాకయ్య కు తీవ్ర గాయాలయ్యాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## గర్భిణుల ఆరోగ్యానికి

# పోషకాహారం అవసరం

- డాక్టర్ పి.సుగుణాకర్ రాజు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ తొర్రూర్

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 18:**

గర్భిణులు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పి. సుగుణాకర్ రాజు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దవంగర ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు పోషకాహారం పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్, ప్రాజెక్టు ఇన్చార్జి లక్ష్మీనారాయణ విజ్ఞప్తి మేరకు ఈ పోషకాహార పంపిణీకి నర్సింగ్ ఆఫీసర్ జి. పద్మావతి చేయూతను అందించారు. ఈ సందర్భంగా సుగుణాకర్ రాజు మాట్లాడుతూ పోషకాహార లోపం వల్ల గర్భిణీలు రక్తహీనత సమస్య ఎదుర్కొంటున్నారని, దాన్ని అధిగమించేందుకు పోషకాహారం తీసుకోవడం తప్పనిసరని పేర్కొన్నారు. మహిళ గర్భం దాల్చినప్ప టి నుంచి బిడ్డకు జన్మనిచ్చే వరకు ఎలాంటి ఆరోగ్య సమ స్యలు తలెత్తకుండా ఉండేందుకు సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. అంతేకాకుండా దాతల సహకారంతో పోషకాహారం అందించిన పెద్దవంగర లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గిరి ప్రసాద్, మిరాజ్, ప్రియాంక మానస డీపీఎంఓ వనాకర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# నంది హిల్స్ లో కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలం

**-స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టనున్న మున్సిపల్ అధికారులు.**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**





వనపర్తి పట్టణంలోని 30వ వార్డు నంది హిల్స్ లో ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైందని కాలనీవాసులు తెలిపారు. సర్వే నంబర్ 1191/ఊ, 1191/రు, 1191/రూ, 1191లు గల భూమిలో గత కొన్నేళ్ల క్రితం రాజా రామేశ్వర రావు డిటిసిపి లేఅవుట్ వెంచర్ వేశారు. ఈ వెంచర్ లో 33 ఫీట్ల రోడ్లు, పార్కు స్థలాలు వదిలి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్లాట్ల విక్రయం చేశారు. ఇందులో భాగంగానే భానూరు నాగేందర్ రైస్ మిల్ కు వెళ్లే దారిలో పట్టణానికి చెందిన మారం సతీష్ 50ఐ50 చదరపు గజాల స్థలాన్ని కొనుగోలు చేశారు. దీనికి ఆనుకొని 33 ఫీట్ల రోడ్డు పక్కన మరికొంత స్థలం పార్కు కోసం విడిచిపెట్టగా దానిని మారం సతీష్ కబ్జా చేసి మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం బోరు వేసి చిన్న షెడ్డు నిర్మించాడని కాలనీవాసులు తెలిపారు. ప్రభుత్వ స్థలం కబ్జా చేయడంతో పాటు ఇండ్ల మధ్యన ఇరుకైన స్థలంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మిస్తే పార్కింగ్ ప్రాబ్లంతో పాటు ఫంక్షన్స్ చేసేవారి వల్ల తమకు అసౌకర్యం కలుగుతుందని కాలనీవాసులు గత ఏడాది మే 15న జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కాలనీవాసుల ఫిర్యాదు మేరకు మునిసిపల్ సిబ్బంది ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుని ప్రయత్నం చేయగా తన నివాసంలో జిల్లా స్థాయి అధికారిని అడ్డెకు ఉంచుకోవడం వల్ల తమ ఫిర్యాదు బుట్ట దాఖలు అయిందని కాలనీవాసులు ఆరోపించారు. ఇదిలా ఉండగా మారం సతీష్ మరికొన్ని చోట్ల ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు వస్తున్న ఉదంతాలతో కాలనీవాసులు మేల్కొని తమ కాలనీలో కూడా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా పెట్టాడని దానికి విముక్తి కలిగించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని వారు మరోసారి మున్సిపల్ అధికారులకు విన్నవించినట్లు తెలిసింది. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు మున్సిపల్ అధికారులు త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం.



# మహారాష్ట్రలో ఎమ్మెల్యే మేఘారెడ్డి విస్తృత ప్రచారం

**-హారతులు పట్టి ఆశీర్వదించిన మహిళలు**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి విస్తృత ప్రచారం చేశారు. సోమవారం దీగ్రాస్ అసెంబ్లీ నియోజకవర్గం లోని కలాస గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాణిక్ రావు ఠాక్రే తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తనతోపాటు మాణిక్రావు ఠాక్రే స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేయగా మహిళలు హారతులు పట్టి ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# చెట్లు నరికారు.. కొమ్మలు తరలించడం మరిచారు

**-ఎలక్ట్రిసిటీ ఏఈ రాజా గౌడ్ తీరుపై కాలనీవాసుల ఆగ్రహం**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



వనపర్తి జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాల వెనకాల నంది హిల్స్ కాలనీలో గత రెండు రోజుల క్రితం కరెంటు తీగల కింద ఉన్న చెట్లను నరికి కొమ్మలను తరలించడంలో ఎలక్ట్రిసిటీ ఏఈ రాజా గౌడ్ అలసత్వం వహించారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీలోని రోడ్డు వెంట ఉన్న చెట్లను ఇష్టాడి ముబ్బడిగా కూలీలతో నరికించి వైపై తీగలు, స్టార్ వైర్లు తెగిపడినా పట్టించుకోలేదని ఆరోపించారు. అలాగే రోడ్డు వెంట ఉన్న చెట్ల కొమ్మలను నరికి నడిరోడ్డుపై వదిలేయడంతో వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత ఏఈ రాజా గౌడ్ ను సంప్రదించగా ఇండ్లలో నివాసం ఉండేవారు తీసేయాలని అంతకంటే మేము చేసేది ఏమీ లేదంటూ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడంతో వారు ఒకింత అసహనానికి గురయ్యారు. ఏఈ రాజా గౌడ్ తీరు విద్యుత్ శాఖలో కూడా బాగోలేదని సంబంధిత అధికారులకు కొందరు పత్రికా ప్రతినిధులకు చెప్పారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే రాజా గౌడ్ ను వెంటనే ఇక్కడి నుంచి బదిలీ చేసి నూతన ఏఈ ని తేవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు.

# పెండింగ్ జీతాలు చెల్లించాలి




**-సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు డిమాండ్.**

**వనపర్తి నేటి ఫోకస్ న్యూస్:**

గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ %డ% వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏవో భాను ప్రకాష్ కు వినతి పత్రం అందజేసినట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ గ్రామపంచాయతీ కార్మికుల గ్రామాలకు మూడు నాలుగు నెలల నుండి జీతాలు బకాయిలు ఉన్నాయని. పండుగకు కూడా జీతాలు రా లేదు అని ప్రశ్నించారు. ఇచ్చే జీతాలు తక్కువ అని పైగా నెలల తరబడి జీతాలు బకాయి ఉండడంతో కార్మికులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే దసరా లోపల జీతాలు చెల్లించాలని. మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని. బట్టలు సబ్బులు నూనెలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అన్ని రకాల పనులు చేస్తూ గ్రామాలను పరిశుభ్రతకు పచ్చదనానికి నిలయంగా నిలుపుతున్న కార్మికులకు నెలల తరబడి జీతాలు రాకపోవడం దారుణమని. కార్మికుల కష్టాన్ని ప్రభుత్వం గుర్తించడం లేదని. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులపై పని భారం తగ్గించాలని వేధింపులు ఆపాలని. ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు వారి కుటుంబంలో ఉద్యోగం ఇచ్చి 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు.. జీవో నెంబర్ 51 సవరించాలని. వారంతపు సెలవులు పండుగ సెలవులు ఇవ్వాలని. పిఎఫ్ ఇఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో . సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ నాయకులు. నందిమల్ల . రాములు గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా జిల్లా కోశాధికారి పుష్ప శీను దాసు రామచంద్రయ్య గంగా నరసింహ భద్రయ్య జమ్ములు సుగ్రీవుడు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు మైసమ్మ తల్లి ఆలయ నూతన దుకాణాల సముదాయము



**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) నవంబర్ : 18**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో అట్కర్ పేట స్థానిక బంగారు మైసమ్మ ఆలయం నూతన దుకాణాల సముదాయమును ఘనంగా నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక %మీూా% శ్రీ చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్, మునిసిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, వైస్ చైర్మన్ చింత గోపాల్, వాడు కౌన్సిలర్ కళిం పటేల్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆర్ శ్రీధర్ రెడ్డి, పృధ్విరాజ్, పద్మశాలి కుల పెద్దలు ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి పూలమాలతో శాలువాలతో సత్కరించడం జరిగినది. బంగారు మైసమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల మనోహర్, ప్రధాన కార్యదర్శి ఎన్నం మల్లేశం, కోశాధికారి అంబటి విశ్వనాథం, రవీందర్, వెంకటేశం. ఆటిపాముల కృష్ణ, ఆటిపాముల లక్ష్మణ్, అడ్డగట్ల శంకర్, సన్వట్ల వీరేశం, నామ రామచందర్, కూచాని సతీష్, చింత ఆనంద్, రుమాండ్ల రాజు, అడ్డగట్ల ప్రహ్లాద్,శేఖర్, మహిళా మణులు ఎన్నం మంగమ్మ, గంజి నరసమ్మ, గంజి ఇందిరా, అండగట్ల అరుణ, ఆలయ అర్చకులు నాగేశ్ పంతులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదము గావించినారు.

# నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత సిఈఓ ను కలిసిన స్థానిక నేతలు

**ఎలివేటెడ్ కారిడార్ వలన నియోజకవర్గ ఎంతో అభివృద్ధి స్థానిక నాయకుడు ఇటుక గోపి**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 18:**

ఎలివేటెడ్ కారిడార్ వలన సికింద్రాబాద్ కంటోన్మెంట్ చుట్టుపక్కల ప్రాంతంల ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించి నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న, కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో మధుకర్ నాయక్ ను, ఇటుక గోపి, అప్పల నాగేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడిగా ఉన్న రేవంత్ రెడ్డికి ఈ ప్రాంతం పై పూర్తిగా అవగాహన ఉంది అని, రాబోయే తరాలకు ట్రాఫిక్ నియంత్రణ కోసం బంగారు భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఈవో మధుకర్ నాయక్, ఎమ్మెల్యే శ్రీ గణేష్, లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టె గిరిదర్, మహంకాళి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# కొడంగల్ ఫార్మాసిటీకి భీమా నుంచి 7 టీఎంసీల నీటిని మళ్లించడం తగదు

**-మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ నని గర్వంగా చెప్పుకుంటూ కొడంగల్ ఫార్మాసిటీకి బీమా ప్రాజెక్టు నుంచి 7 టీఎంసీల నీటిని వాడుకోవడం పాలమూరు రైతాంగానికి తీవ్ర నష్టం చేసినవారవుతారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం తన నివాసం నుంచి మాట్లాడుతూ ఓ ప్రకటన విడుదల చేశారు. ఫార్మసిటీకి 7 టీఎంసీల నీటిని కేటాయిస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో దేవరకద్ర మక్తల్ వనపర్తి కొల్లాపూర్ ప్రాంతాల రైతులకు ఇది గొడ్డలి పెట్టు వంటి నిర్ణయం అవుతుందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ముచ్చర్ల దగ్గర ఫార్మాసిటీ కోసం 14 వేల ఎకరాలు స్వీకరించిందని దానిని పక్కకు పెట్టి కొడంగల్ లో వద్దన్న చోట ఫార్మాసిటీ పెడతాం అంటూ రైతులను జైలుకు పంపిన చరిత్ర రేవంత్



రెడ్డికే దక్కుతుందని విమర్శించారు. రైతులను బెదిరించి భయపెట్టి జైల్లో వేసి బలవంతంగా భూసేకరణ చేసేందుకు గట్టిగా ప్రయత్నిస్తోందని అన్నారు. ఫార్మసిటీ కోసం ఉన్నకొద్ది కృష్ణా నీళ్లను వాడుకోవడం మాని గోదావరి నీళ్లను తేవాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న జిల్లా రైతాంగానికి ఒక్క టీఎంసీ నీటిని కూడా ఇచ్చే ప్రయత్నం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఈ ఏడాది ఒక అరవై శాతం నీళ్లు ఇచ్చే అవకాశం ఉండేదని అలా కాకుండా తట్టెడు మట్టి తీయకుండా ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని విమర్శించారు. కాళేశ్వరం నీళ్లే రాలేదు అని ఎగతాళి చేసుకుంటూ అబాండాలు వేసుకుంటూ కాలయాపన చేస్తున్నారని అదే కాళేశ్వరం నీళ్లు లేకపోతే హల్దీ వాగు రిజర్వాయర్లకు నీళ్లు ఎట్లా వచ్చాయని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి లాంటి కొత్త ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టి 90 శాతం పూర్తి చేసిందని భారీ వాగుల మీద 1000కి పైగా చెక్ డ్యాములు కూడా నిర్మించామని తెలిపారు. ప్రస్తుతం ఎండాకాలంలో కూడా చెక్ డ్యాములు అలుగు పారుతున్నాయని ప్రవాహం ద్వారా వచ్చే నీటిని నిల్వ చేసే పని ఈ ప్రభుత్వం చేయకపోవడం శోచనీయమన్నారు.





## రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు

**రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత**

**ట్రాఫిక్ అడిషనల్ కమీషనర్ అఫ్ పి. విశ్వ ప్రసాద్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 18:

వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన లేకపోవడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి, ట్రాఫిక్ అడిషనల్ కమీషనర్ అఫ్ పి. విశ్వ ప్రసాద్ అన్నారు. సోమవారం నాడు టి.టి.ఐ బేగంపేట్ లో ట్రాఫిక్ ఉల్లంఘన దారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో, అడిషనల్ కమీషనర్ అఫ్ పోలీస్ పి. విశ్వ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని, రోడ్ మీద ఫుట్ పాత్ లేనప్పుడు కుడి వైపున మాత్రమే నడవాలి, దాని వలన ఎదురు వచ్చే వాహనాలను గుర్తించి ప్రమాదాలను నివారించవచ్చు అని చెప్పారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపరాదని, మద్యం సేవిస్తే ఆటో లేదా ఏదైనా ట్రాన్స్పోర్ట్ వాహనం లో వెళ్లాలని తెలియజేశారు. దాని వలన వారు మరియు వారి కుటుంబ సభ్యులు సురక్షితంగా వుంటారు. మద్యం మానివేయడం చాల మంచిదని దాని వలన కుటుంబం మరియు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుంది అన్నారు. ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి వివరించడం జరిగింది. ప్రతి సిటిజెన్ కి ట్రాఫిక్ రూల్స్ రెగ్యులేషన్స్ గురించి తప్పకుండ తెలిసి ఉండాలి, దాని వలన రోడ్డు ప్రమాదాలను చాలావరకు నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమములో సుమారు 250 మంది ట్రాఫిక్ ఉల్లంఘన దారులు, మరియు నార్త్ జోన్ ఎసిపి జి. శంకర్రాజు, బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ వి. రాంచందర్, బేగంపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాపయ్య, సిబ్బంది అయాన్, కృష్ణ మరియు హీరో మోటోకార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ సాదిక్ సాగర్, సూపర్వైజర్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## అభిరుచులకు అనుగుణంగా కార్ల డిజైన్లు



తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 18

వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా కార్ల డిజైన్లు అందుబాటులోకి వస్తున్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని ఆదర్శ ఆటో మోటివ్స్ ఆధ్వర్యంలో మారుతి కంపెనీ నుండి వెలువడిన డ్యాజలింగ్ డిజైర్ కారును మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.... కారు కొనుగోలు అనేది సమాజంలో గౌరవ సూచకంగా ప్రజలు భావిస్తారని తెలిపారు. కార్ల మార్కెట్ తెలంగాణ రాష్ట్రంలో వృద్ధి చెందిందని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో అనేక రకాల కార్లు అందుబాటులోకి వచ్చాయని, మన బడ్జెట్లో నచ్చిన ఫీచర్లతో కారు కొనుగోలు చేస్తున్నారన్నారు. కారు ప్రస్తుతం మధ్యతరగతి ప్రజలకు సైతం అందుబాటులోకి వస్తుందన్నారు. కార్ల పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ గుగులోతు శంకర్, ఆదర్శ వరంగల్ సేల్స్ మేనేజర్ రేణుకుంట్ల అశోక్, తొర్రూర్ మేనేజర్ చిట్టిమల్ల మహేష్, షోరూం సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మీసాల ఎల్లేష్ ఎన్నిక


**దళిత జర్నలిస్ట్ ల హక్కుల కొరకు కృషి చేస్తా**

**సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి**

**తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు**



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 18:



డిసెంబర్ 10న ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర జరిగే దళిత జర్నలిస్ట్ ల మహాధర్నాను జయప్రదం చేయాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ అన్నారు. ఆదివారం హైదరాబాదులోని ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశం అనంతరం, దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కంటోన్మెంట్ రిపోర్టర్ మీసాల ఎల్లేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ రాజు లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాశపోగు జాన్ మాట్లాడుతూ... దళిత జర్నలిస్టుల ఐక్యత కొరకు, వారి హక్కుల కోసం పోరాటం చేయాలని తెలి పారు. మీసాల ఎల్లేష్ మాట్లాడుతూ... రాష్ట్ర సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్టు లకు ప్రాధాన్యత కల్పించాలని, దళిత జర్నలిస్ట్ ల హక్కుల కొరకు పోరాటం చేస్తానని తెలిపారు, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిన ఫో రం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దిగారి స్వామి, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## కాలం ముగిసిన మందులను విక్రయిస్తున్న గాయత్రి మెడికల్ షాప్

**45 రకాల మందులను సీజ్ చేసిన డ్రగ్స్ అధికారులు**

**అనుమతులు లేని అబార్షన్ కిట్టులు గుర్తించిన అధికారులు**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 18:



సికింద్రాబాద్ సీతాఫల్ మండి చౌరస్తా గాయత్రి మెడికల్ షాప్ లో కాలం ముగిసిన మందులను విక్రయిస్తున్న 45 రకాల మందులను గుర్తించి సీజ్ చేసిన డ్రగ్స్ కంట్రోల్ అధికారులు. డ్రగ్స్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక తనిఖీల భాగంగా సికింద్రాబాద్ సీతాఫల్మండి గాయత్రి మెడికల్ షాపుల లో తనిఖీలు చేయగా కాలం ముగిసిన 45 రకాల మందుల ను గుర్తించరు. ఈ మందుల విలువ దాదాపు రూ. 1. 25 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ మొత్తం మందులను సీజ్ చేశామని తెలిపారు . కాలం ముగిసిన మందుల తో పాటు అనుమతులు లేని అబార్షన్ కిట్టులను గుర్తించి సీజ్ చేసిన అధికారులు. కాలం చెల్లిన మందులతో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. ఇలాంటి మందులను విక్రయిస్తున్న మెడికల్ షాపుల పై డ్రగ్ కంట్రోల్ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

## కొడంగల్ లగచర్ల బాధితులకు అండగా నిలబడ్డ రాయపర్తి బిఆర్ఎస్ పార్టీనాయకులు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి

రాయపర్తి మండల కేంద్రంలో వరంగల్ ఖమ్మం రహదారిపై గిరిజనుల ఆధ్వర్యంలో మహాదార కార్యక్రమాన్ని నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మీడియా తో మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు



కొడంగల్ నియోజకవర్గం లగచెర్ల లో ఫార్మాసిటీ భూ సేకరణ లో భాగంగా అన్యాయంగా గిరిజనుల భూమిని లాక్కోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేసి అక్కడ విఫలమై అమాయక గిరిజనుల పైన అక్రమ కేసులు ఎత్తివేయాలని అక్కడ బాధ్యుల పైన ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధిక చట్టం కింద కఠినమైన చర్యలు తీసుకోవాలని భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు అనంతరం మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు గిరిజనులు పాల్గొన్నారు.